ప్రజలకు కూటమి ప్రభుత్వం వెన్నుపోటు

- హామీలు అమలు చేయని ప్రభుత్వం
- ప్రజల పక్షాన వైఎస్ఆర్‌సీపీ పోరుబాట
- వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి





నందలూరులో పోస్టర్లు విడుదల చేస్తున్న ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి, సిద్దవటం మండలం భాకరాపేటలో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

నందలూరు : కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో రాష్ట్ర ప్రజలను వెన్నుపోటు పొడించిందని, వారి తరఫున ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఈ నెల 4వ తేదీన రాజంపేటలోని ఆర్‌అండ్‌బీ బంగ్లా వద్ద తలపెట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ మేడా విజయ భాస్కర్‌రెడ్డి అన్నారు. నందలూరులో సోమవారం వెన్నుపోటు దినం కార్యక్రమ పోస్టర్లను వైఎస్ ఆర్‌సీపీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలను నిలువునా మోసగించిన కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను నిరసిస్తూ వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 4వ తేదీన వెన్నుపోటు దినం నిర్వహించాలని పిలుపునిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు భూమన శివశంకర్‌రెడ్డి, గొబ్బిళ్ల త్రినాథ్, గడికోట వెంకటసుబ్బారెడ్డి, అనుదీప్ జయసింహ, అరిగెల సౌమిత్రి, పల్లె మాధవి, గుండు మల్లిఖార్జునరెడ్డి, నడివీధి సుధాకర్, గుణ యాదవ్, గీతాల నరసింహారెడ్డి, బూసి రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, షావలి, భాస్కర్‌యాదవ్, అజీజ్, ఇబ్బుబాయ్, కాకి చంద్ర, పొదిలి దేవి, మోదుగుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వెన్నుపోటు దినం కార్యక్రమానికి తరలిరావాలి

సిద్దవటం : రాజంపేట ఆర్డీఓ కార్యాలయం వద్ద ఈ నెల 4వ తేదీన వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమానికి మండలంలోని వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు, అనుబంధ సంస్థల నాయకులు తరలి రావాలని వైఎస్ఆర్‌సీపీ సిద్దవటం మండల కన్వీనర్ సింగం నీలకంఠారెడ్డి తెలిపారు. సిద్దవటం మండలం భాకరాపేట మూడు రోడ్ల కూడలిలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు వెన్నుపోటు దినం పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందన్నారు. రాష్ట్రంలో వారు ప్రజలకు చేసిన మోసాలు, అరాచకాలు, అన్యాయాలపై రాజంపేట నియోజకవర్గంలోని ఆర్డీఓ కార్యాలయం వద్ద వెన్నుపోటు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరిరెడ్డి, ఉప మండలాధ్యక్షుడు నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఇంటెలెక్చువల్ ఫోరం అధ్యక్షుడు నాయాబ్‌రసూల్, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి వల్లిచాన్, జిల్లా రైతు విభాగం కార్యదర్శి పల్లె సుబ్బరామిరెడ్డి, జ్యోతి వెంకట సుబ్బారెడ్డి, రాజంపేట నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు కె.వి. సుబ్బయ్య, ఎంపీటీసీలు శివయ్య, లక్ష్మిరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్‌నూర్, మండల యూత్ కన్వీనర్ క్రిష్ణచైతన్య, రైతు విభాగం యూత్ కన్వీనర్ వై. రామిరెడ్డి, సర్పంచ్ ఈశ్వర్‌రెడ్డి, పార్టీ నాయకులు ఎం.శ్రీనివాసులరెడ్డి, ఎం.సుబ్బారెడ్డి, శివరామిరెడ్డి, కె.వి.సబ్బారెడ్డి, కనగాల నరసింహారావు, ప్రసాద్‌రెడ్డి, ఎం.వి.సుబ్బారెడ్డి, వావిళ్ల శ్రీనివాసుల రెడ్డి, క్రిష్టారెడ్డి, సుబ్బారెడ్డి, యల్లయ్య, సుధాకర్, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సుండుపల్లె : మండల వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి ఈ నెల 4వ తేదీన బుధవారం రాజంపేటలో జరగబోయే వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కన్వీనర్ రామస్వామిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, శాసనసభ్యులు ఆకేపాటి అమరనాథ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బస్టాండ్ ఆవరణలోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం వెన్నుపోటు దినం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు ఆరంరెడ్డి, వైఎస్ఆర్‌సీపీ బూత్ కమిటీల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెహమాన్‌ఖాన్, జెడ్పీటీసీ ఇస్మాయిల్, జిల్లా గిరిజన విభాగం అధ్యక్షుడు చంద్రనాయక్, సర్పంచ్ రామాజయచంద్ర, ఎంపీటీసీలు నసీమాబాను, ఆదంఖాన్, బేరిపల్లి రఫీ, లలిశెట్టి శంకర, బెల్లం సంజీవరెడ్డి, చింటూరెడ్డి, రాజశేఖర్‌నాయక్‌తోపాటు పలువురు వైఎస్ఆర్‌సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీరబల్లి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 4న జరగబోయే వెన్నుపోటు దినం కార్యక్రమం పోస్టర్లను వీరబల్లి మండల కేంద్రం బస్టాండ్ ఆవరణలోని వైఎస్సార్ విగ్రహం వద్ద నాయకులు, పార్టీ శ్రేణులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వీరబల్లి మాజీ ఎంపీపీ గాలివీటి విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్‌రెడ్డి, పంచాయతీరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాలివీటి వీరనాగిరెడ్డి, రాజంపేట నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ నాయకులు గాలివీటి మదన్‌రెడ్డి, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గాలివీటి వివేకానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట : వెన్నుపోటు పొడవడంలో చంద్రబాబు దిట్ట అని రాష్ట్ర మాజీ డైరెక్టర్లు ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, మండల వైఎస్సార్ సిపి అధ్యక్షుడు టక్కోలు శివారెడ్డిలు అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఇవ్వకుండా రాష్ట్ర ప్రజలను సీఎం చంద్రబాబు నాయుడు మోసం చేయడంతో వైఎస్సార్ సిపి నిరసనగా సోమవారం స్థానిక దివంగత నేత వైఎస్సార్ విగ్రహం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం వెన్నుపోటు దినం వాల్ పోస్టర్లు, వైఎస్సార్ సిపి మండల అధ్యక్షుడు టక్కోలు శివారెడ్డి ఆధ్వర్యంలో మండల వైఎస్సార్ సిపి నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వైఎస్సార్ సిపి సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వీరబల్లిలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద..



సుండుపల్లెలోని బస్టాండ్ ఆవరణలో...



ఒంటిమిట్టలో..

క్లుప్తంగా

తైక్వాండోలో ప్రతిభ



సర్టిఫికెట్ అందుకుంటున్న క్రీడాకారుడు

రాజంపేట టౌన్ : ఈనెల ఒకటవ తేదీన గుంటూరులో జరిగిన ఏపీ తైక్వాండో బ్లాక్‌బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో రాజంపేటకు చెందిన ఏకలవ్య మార్షల్ అకాడమి క్రీడాకారులు సత్తాచాటి ఉత్తీర్ణులయ్యారు. ఈ విషయాన్ని ఏకలవ్య మార్షల్ ఆర్ట్స్ అకాడమి కోచ్ సునీల్ సోమవారం ఇక్కడి విలేకరులకు తెలిపారు. రాజంపేట పట్టణానికి చెందిన ఉద్దండపు బాలాజీ గణేష్ బ్లాక్ బెల్ట్ డాన్–2లో, డి.సహస్ర, జి.దేదీప్య, జి.సుస్వరశ్రీ, కెఎల్.భరణి, ఎం.కౌశల్‌కుమార్ రావు బ్లాక్‌బెల్ట్ డాన్–1లో ఉత్తీర్ణత సాధించారన్నారు. ఉత్తీర్ణులైన క్రీడాకారులకు తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు చైతన్యకుమార్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు పంపిణీ చేసినట్లు సునీల్ తెలిపారు.

నివాళి



తులసమ్మ మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి జగదాంబసెంటర్ (రామాపురం) : రామాపురం మండలం రాచపల్లె గ్రామం బీదవాండ్లపల్లెకు చెందిన వైఎస్ఆర్‌సీపీ యువ నాయకుడు దుగ్గనపల్లె యోగాంజులురెడ్డి మాతృమూర్తి తులసమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. సోమవారం ఉదయం తులసమ్మ మృతదేహాన్ని స్థానిక నాయకులతో కలిసి వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. ఆమె మృతి పట్ల సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

సంతాపం



నరసింహారెడ్డి మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే ఆకేపాటి

రాజంపేట రూరల్ : వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథరెడ్డి.. కసిరెడ్డి నరసింహారెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించారు. మండల పరిధిలోని కొండ్లోపల్లి గ్రామానికి చెందిన నరసింహారెడ్డి సోమవారం మృతి చెందారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు నాగా పృథ్వీపతిరెడ్డి, ఎంపీటీసీ నాగా శేఖరరెడ్డిలతో కలిసి నరసింహారెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించి వారి సోదరుడు రాఘవరెడ్డిని కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళులు అర్పించిన వారిలో గ్రామ ప్రజలు ఉన్నారు.


బాధ్యతల స్వీకరణ



హెచ్‌ఎం రామకృష్ణను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

సంబేపల్లె : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా రామకృష్ణ సోమవారం బాధ్యతలు చేపట్టారు. బదిలీపై ఇక్కడికి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయుడుగా పని చేస్తున్న నరసింహారెడ్డి రాయచోటి డైట్ లెక్చరర్‌గా వెళ్లారు. అనంతరం ఉపాధ్యాయులు శాలువా, పుష్పగుచ్ఛాలతో సన్మానించారు.

ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు



ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నారా రోహిత్, నాయకులు

చిట్వేలి : మండల పరిధిలోని నక్కలపల్లి పంచాయతీ కేంద్రంలో సోమవారం టీడీపీ వ్యవస్థాపకులు, నందమూరి తారకరామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువనటుడు నారా రోహిత్ హాజరై ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. టీడీపీని స్థాపించడం ద్వారా ఎన్టీఆర్ ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ముక్కా రూపానందరెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రమోహన్ నాయుడు, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆక్రమణపై ఫిర్యాదు

కలికిరి: మండలంలోని గుట్టపాళెం గ్రామం గుట్టపాళెంకస్పాలో ప్రభుత్వ స్థలాన్ని స్థానికులు కొందరు ఆక్రమించుకుని కట్టడాలు చేపడుతున్నట్లు స్థానికులు సోమవారం గ్రామస్తులు తహసీల్దారు మహేశ్వరిభాయికి ఫిర్యాదు చేశారు.

టీబీ ముక్తా భారత్‌ను విజయవంతం చేయాలి



రాజంపేట రూరల్ : గోడ పత్రాలు ఆవిష్కరిస్తున్న ఏఎస్పీ, వైద్యులు

రాజంపేట రూరల్ : ప్రధాన మంత్రి(పీఎం)టీబీ ముక్తా భారత్ అభియాన్ 100డేస్ అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఎస్పీ మనోజ్ రామ్‌నాథ్‌హెగ్డే వైద్యులకు సూచించారు. మండల పరిధిలోని ఎర్రబల్లి వద్దనున్న ఏఎస్పీ కార్యాలయంలో సోమవారం వైద్య బృందంతో కలిసి ఏఎస్పీ టీబీ ముక్తా భారత్ అభియాన్ 100డేస్ గోడ పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సానే శేఖర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్‌లో టీబీ పైన 100 రోజులు అవగాహన సదస్సులు నిర్వహించటంతో పాటు 60 సంవత్సరాల పైబడిన వారిని, డయాబెటీఎస్ వారిని, పొగతాగే వారిని, మద్యం సేవించే వారిని, బీఎంఐ వారిని, హెచ్‌ఐవీ వారిని, గత 5 సంవత్సరాల టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించాలన్నారు. వారిలో ఎవరికైనా వ్యాధి లక్షణాలు ఉంటే వారికి గళ్ల పరీక్షలు నిర్వహించి ఎక్సరే తీయించాలన్నారు. వ్యాధి నిర్ధారణ అయితే వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీబీ వైద్యాధికారులు శరత్, లక్ష్మీప్రసన్న, వికాస్, అశోక్, స్నేహ, టీబీ సూపర్ వైజర్ పిల్లి జయప్రకాష్, శివరాం, జగన్ తదితరులు పాల్గొన్నారు.

సుండుపల్లె : ప్రజలందరూ క్షయ వ్యాధి పట్ల జాగ్రత్త వహించాలని డాక్టర్ శేఖర్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని రాయవరం పీహెచ్‌సీలో టీబీ ముక్త అభియాన్ సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి అంటువ్యాధి అని, వ్యాధిగ్రస్తులు దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు వెలువడే తుంపర్ల ద్వారా గాలిలో కలిసి ఇతరులకు వ్యాపిస్తుందని తెలిపారు. ప్రజలందరూ క్షయ వ్యాధి రహిత భారత్‌కు సహకరించి క్షయ వ్యాధి ముగింపునకు స్వస్తి పలుకుదామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈఓ వీరనారాయణ, సూపర్‌వైజర్ ఎల్లమ్మ, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లి : టీబీ కేసులను వేగవంతంగా గుర్తించి, మరణాలను తగ్గించడం, కొత్త కేసులను నిరోధించడమే టీబీ ముక్తా భారత్ అభియాన్ ముఖ్య ఉద్దేశ్యమని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ నిలోఫర్ బేగమ్ పేర్కొన్నారు. జూన్ 2వ తేది నుంచి సెప్టెంబర్ 10వ తేది వరకు జరిగే వంద రోజుల ఈ కార్యక్రమంపై స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రెడ్డి కీర్తి, ధరణి, మహేశ్వర్, సులోచన, స్టాఫ్ నర్సులు, సిబ్బంది, రోగులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి



ఎమ్మెల్యే ఆకేపాటిని సన్మానిస్తున్న నిర్వాహకులు

రాజంపేట టౌన్ : తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహిస్తే ఏ రంగంలో అయినా రాణించగలరని ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని కళాంజలి కళ్యాణ మండపంలో ఏఆర్ డ్యాన్స్ అకాడమి డ్యాన్స్ మాస్టర్ బొజ్జా అభిరామ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ఫంక్షన్‌కు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పిల్లలకు చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు అవసరమన్నారు. ప్రస్తుతం పోటీతత్వం ఎక్కువైనందున తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించాలన్న ఉద్దేశంతో పిల్లలపై వత్తిడి పెంచుతున్నారన్నారు. చదువు వల్ల పిల్లలకు మానసిక వత్తిడి అధికమవుతున్నందున క్రీడలు, నృత్యాలు వంటి వాటిల్లో తర్ఫీదు ఇప్పిస్తే మానసికోల్లాసం, శారీరక ధృడత్వం కలుగుతుందని తెలిపారు. దీనివల్ల చదువులో రాణించగలరన్నారు. పిల్లలు కూడా చదువును నిర్లక్ష్యం చేయకుండా క్రీడలు, ఇతర విభాగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. పట్టణంలో అనేక మంది కళాకారులు, క్రీడల్లో ప్రావీణ్యంగల వారు పిల్లలకు శిక్షణ ఇస్తుండటం ఎంతైనా అభినందనీయమన్నారు. ఇక్కడ శిక్షణా సంస్థలు లేకుంటే పిల్లలు ఇతర రంగాల్లో ప్రావీణ్యం చూపలేరని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆకేపాటిని నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి పాపినేని విశ్వనాథ్‌రెడ్డి, కౌన్సిలర్ సనిశెట్టి నవీన్‌కుమార్, డిసిఎంస్ మాజీ చైర్మన్ దండు గోపి, వైఎస్సార్ సిపి వివిధ విభాగాల కన్వీనర్లు జివి.సుబ్బరాజు, గోవిందు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎం పోస్టులను పదోన్నతులతో భర్తీ చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌టీఏ రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీనివాస రాజు

రాయచోటి టౌన్ : కొత్తగా రూపొందిస్తున్న విద్యా వ్యవస్థలో ప్రధానోపాధ్యాయుల పోస్టులన్నీ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల పదోన్నతుల ద్వారానే భర్తీ చేయాలని నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె. శ్రీనివాస రాజు డిమాండ్ చేశారు. సోమవారం బాలికోన్నత పాఠశాల భవనంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల పోస్టు అనునది కేవలం పదోన్నతి ద్వారా మాత్రమే అనే నిబంధన ఉన్నప్పటికీ సదరు పోస్టులను డైరెక్ట్ రిక్రూట్మెంట్‌కు (డీఎస్సీకి కూడా కేటాయిస్తున్నారనే సమాచారం వస్తోంది) నియమించడం ఆక్షేపణీయమన్నారు. మోడల్ ప్రాథమిక పాఠశాలలకు కేటాయించిన ప్రధానోపాధ్యాయుల పోస్టులను 100 శాతం సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల పదోన్నతుల ద్వారానే భర్తీ చేయాలని, అలా కాకుండా పాఠశాలల సహాయకుల స్థాయిని తగ్గిస్తూ వారిని తాత్కాలిక ప్రాతిపదికన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా నియమించడం వల్ల విద్యావ్యవస్థకు చెడ్డపేరు వస్తుందన్నారు. దీనిని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. ఇలాంటి నిర్ణయాల విడనాడాలని లేకపోతే ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు ఉద్యమబాట పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. దీనిని ప్రభుత్వ వెంటనే సవరించుకోవాలని కోరారు. పాఠశాల సహాయకులను కేవలం ఉన్నత పాఠశాలలోనే వినియోగించుకొని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులను డైరెక్టు రిక్రూట్మెంట్ ద్వారా కాకుండా పదోన్నతుల ద్వారా మాత్రమే భర్తీ చేయాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టీఏ (నోబెల్ టీచర్స్ అసోసియేషన్) నాయకులు నల్లమల రామాంజులు, పక్కీరా, కులశేఖర్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, ఆర్‌వి రమణ, రాజేంద్ర నాయుడు, ఆరీఫుల్లా, వెంకట్రామ రాజు, శ్రీనివాసులు, నాగేశ్వ రాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించాలి



మాట్లాడుతున్న ఎంఈఓ–2 సుబ్బరాయుడు

రాజంపేట టౌన్ : ఈ నెల 12వ తేదీ నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయని, అదే రోజు నుంచి ప్రారంభమయ్యే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంలో వంట ఏజెన్సీలు మెనూను విధిగా పాటించాలని ఎంఈఓ–2 సుబ్బరాయుడు తెలిపారు. స్థానిక బాలికోన్నత పాఠశాలలో సోమవారం వంట ఏజెన్సీ నిర్వాహకులకు, వంటలు తయారు చేసే వారికి వంటల తయారీపై పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో నిర్వహించిన సమావేశంలో ఎంఈఓ మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచితో కూడిన ఆహార పదార్థాలను అందించాలని తెలిపారు. వంటల పోటీల్లో గెలుపొందిన వారికి ఎంఈఓ బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కార్యాలయ కో–ఆర్డినేటర్ పి.జిలానిఖాన్, సీఆర్పీ సుబ్బరాయుడు, ఈశ్వర్‌రెడ్డి, వంట ఏజెన్సీ నిర్వాహకులు ముజఫర్ అహమ్మద్, లక్ష్మీదేవి, మున్ని, వెంకటనరసమ్మ, అవ్వారు వెంకటసుబ్బమ్మ, గుల్జార్‌బేగం తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపులపై ప్రత్యేక దృష్టి పెట్టండి



వీఆర్‌ఓల సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ అమరేశ్వరి

పెనగలూరు : డీలర్ షాపులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తహసీల్దార్ అమరేశ్వరి అన్నారు. సోమవారం మండలంలోని వీఆర్‌ఓలతో తహసీల్దార్ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డీలర్ల ద్వారా రేషన్ కార్డులకు బియ్యం సరఫరా చేస్తున్నందున ఎలాంటి అవకతవకలు జరగకుండా తనిఖీలు చేపట్టాలని తెలియజేశారు. అలాగే గ్రీవెన్స్ ద్వారా వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. పలు సమస్యలపై ఆమె వీఆర్‌ఓలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో వివిధ పంచాయతీల వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

మలేరియాపై అప్రమత్తంగా ఉండాలి



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది

పుల్లంపేట : ప్రస్తుతం వర్షాకాలం కావడంతో మలేరియా మాసోత్సవాలలో భాగంగా సోమవారం డాక్టర్ మనోజ్ చంద్ర, డాక్టర్ శ్రీనిజల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోజ్ చంద్ర మాట్లాడుతూ ప్లాస్మోడియా జాతికి చెందిన ఆడ అనాఫిల్స్ దోమ కుట్టడం వలన మలేరియా వ్యాపిస్తుందని, చలి, ఒళ్లు నొప్పులతో కూడిన విపరీతమైన జ్వరం వస్తుందని, రోజుమార్చి రోజు జ్వరం రావడం ఈ వ్యాధి లక్షణాలు అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ రాజు, స్థానిక ఏఎన్‌ఎంలు లక్ష్మీదేవి, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కవి సమ్మేళనానికి ఆహ్వానం

నందలూరు : కడప జిల్లా బ్రహ్మంగారిమఠంలోని శ్రీ అచలానంద ఆశ్రమంలో ఈ నెల 8వ తేదీన జరగనున్న కవి సమ్మేళనానికి సనాతన ధర్మసారథి బిరుదంకితులు, ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షులు, రాజంపేట స్పెషల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ డాక్టర్ పసుపులేటి శంకర్‌ను గౌరవ అతిథిగా ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు కేసిరాజు గజల్ శ్రీనివాస్, కడప జిల్లా సంచాలకులు బొల్లు రామమోహన సంయుక్తంగా ఆహ్వానించారు. గుంటూరులో 2026 సంవత్సరం జనవరి నెలలో శ్రీ సత్య సాయి స్పిరిట్యుట్ సిటీ మైదానములో జరిగే 3వ ప్రపంచ తెలుగు మహాసభలకు స్ఫూర్తిదాయకంగా బ్రహ్మంగారిమఠంలో ఉపోద్ఘాత కవి సమ్మేళనం 500 కవులతో నిర్వహించనున్నారు. తెలుగు భాష అభివృద్ధికి, తెలుగు సాహిత్యాభివృద్ధికి శంకర చేస్తున్న కృషిని గుర్తించి గౌరవ అతిథులుగా ఆహ్వానిస్తున్నామని గజల్ శ్రీనివాస్ తెలిపారు.

నూతన నియామకం

కడప కార్పొరేషన్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లాలోని పలు మండలాలకు అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.

గాలివీడు అనుబంధ విభాగాల అధ్యక్షులు

గాలివీడు మండలం యువజన విభాగం అధ్యక్షుడిగా ఎం.రమణారెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలిగా నాగేశ్వరమ్మ, రైతు విభాగం అధ్యక్షులుగా జి.రెడ్డెప్పరెడ్డి, బీసీ విభాగం అధ్యక్షులుగా వి.నరేష్, ఎస్సీ విభాగం అధ్యక్షులుగా జి.రెడ్డెయ్య, ఎస్టీ విభాగం అధ్యక్షులుగా శంకర్ నాయక్, మైనార్టీ విభాగం అధ్యక్షులుగా ఎస్.నిజాముద్దీన్, క్రిస్టియన్ మైనార్టీ విభాగం అధ్యక్షులుగా ఎస్.సునీల్, స్టూడెంట్ విభాగం అధ్యక్షులుగా జె.హర్షవర్ధన్‌రెడ్డి, పంచాయతీ విభాగం అధ్యక్షులుగా ఎం.భానుమూర్తిరెడ్డి, ఆర్‌టీఐ విభాగం అధ్యక్షులుగా బి.అనిల్, వలంటీర్స్ విభాగం అధ్యక్షులుగా వి.శ్రీహరి, చేనేత విభాగం అధ్యక్షులుగా ఎస్.శ్రీనివాసులు, వాణిజ్య విభాగం అధ్యక్షులుగా ఆర్.నాగభూషణం, వైఎస్సార్ టీయూసీ అధ్యక్షుడిగా టి.రమణయ్య, అంగన్వాడీ విభాగం అధ్యక్షురాలిగా కె.శ్వేత, సాంస్కృతిక విభాగం అధ్యక్షులుగా బి.రామాంజులరెడ్డి, సోషల్ మీడియా విభాగం అధ్యక్షులుగా బి.శివారెడ్డి, దివ్యాంగుల విభాగం అధ్యక్షులుగా ఎస్‌కే మహమ్మద్ గౌస్, ప్రచార విభాగం అధ్యక్షులుగా ఎస్‌కే జాఫర్‌లు నియమితులయ్యారు.

రాయచోటి మున్సిపాలిటీ

యువజన విభాగం అధ్యక్షుడిగా షేక్ ఇంతియాజ్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఎం.నజీనీస్, బీసీ విభాగం అధ్యక్షులుగా మస్తాన్, ఎస్సీ విభాగం అధ్యక్షులుగా ఎ.రెడ్డెయ్య, ఎస్టీ విభాగం అధ్యక్షులుగా ఈశ్వర్ నాయక్, మైనార్టీ విభాగం అధ్యక్షులుగా ఎం.ఖలీల్‌బేగ్, స్టూడెంట్ విభాగం అధ్యక్షులుగా మొగల్ ఫైజాన్ బేగ్, మున్సిపల్ విభాగం అధ్యక్షులుగా షేక్ ఖాదర్‌వలీ, ఆర్‌టీఐ విభాగం అధ్యక్షులుగా షేక్ సొహైల్, వలంటీర్స్ విభాగం అధ్యక్షులుగా ఎ.రూపేష్‌కుమార్, చేనేత విభాగం అధ్యక్షులుగా షేక్ అబూబకర్, సాంస్కృతిక విభాగం అధ్యక్షులుగా పి.మహబూబ్‌బాషా, సోషల్ మీడియా విభాగం అధ్యక్షులుగా పి.ముష్రఫ్‌ఖాన్, దివ్యాంగుల విభాగం అధ్యక్షులుగా షేక్ జిలాన్, ప్రచార విభాగం అధ్యక్షులుగా షేక్ ఖాదర్ బాషలు నియమితులయ్యారు.

ప్రభుత్వం నిర్ణయించిన రుసుం తీసుకోవాలి

సుండుపల్లె : ప్రభుత్వం నిర్ణయించిన రుసుములకే కొత్త రైస్‌కార్డులు, పాత కార్డులలో మార్పు చేర్పులు చేయాలని ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి సచివాలయ సిబ్బందికి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరూ గ్రామ సచివాలయాల్లో కొత్త రైస్‌కార్డు నమోదుకు రూ.24, పాత కార్డులలో వ్యక్తిని తొలగించుటకు కానీ లేదా చేర్చుటకు కానీ ఒక కార్డుకు రూ.48 మాత్రమే చెల్లించి నమోదు చేయాలని ఆయన తెలియజేశారు. సచివాలయాల్లో ఎక్కడైనా ప్రభుత్వం నిర్ణయించిన డబ్బుల కంటే ఎక్కువ డబ్బులు అడిగితే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సచివాలయ సిబ్బందిని ఆయన హెచ్చరించారు.

పార్టీ పటిష్టతకు కృషి చేయాలి



మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులును సన్మానిస్తున్న సిద్దు

రైల్వేకోడూరు అర్బన్ : వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ విభాగాల్లో పదవులు పొందిన వారు పార్టీ పటిష్టత, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే కొరముట్ల, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డిలను నియోజకవర్గ ప్రచార విభాగం అధ్యక్షుడిగా నియమితులైన దాడిశెట్టి సిద్ధూరాయల్ సోమవారం సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువు నాయకులు పాల్గొన్నారు.

సత్కారం

లక్కిరెడ్డిపల్లి : వైఎస్సార్‌సీపీ స్టేట్ యూత్ వింగ్ జాయింట్ సెక్రటరీగా నియామకం కాబడిన వినయ్‌కుమార్‌రెడ్డికి మండలంలోని బి ఎర్రగుడి గ్రామంకు చెందిన పలువురు యువత సోమవారం కేక్ కట్ చేసి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. పార్టీని బలోపేతం చేసి పార్టీ అధ్యక్షుల ఆదేశాలను అనుసరిస్తూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో దివాకర్ రెడ్డి, వెంకట రమణ, అశోక్ రెడ్డి, మహీంద్ర తదితరులు పాల్గొన్నారు.